విశాలాంధ్ర - మల్కాపురం: మన మీద మనకున్న నమ్మకమే విజయానికి పునాది అని హెచ్.పి.సి.ఎల్.కు చెందిన హెచ్.ఆర్. మేనేజర్ భారతి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో బుధవారం జరిగిన సీనియర్ విద్యార్థినుల వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏది లేదని అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర కృషి ఉంటే విజయాలు మన సొంతం అవుతాయని ఆమె అన్నారు. ప్రతి మహిళ ఇంటి పనిని, ఉద్యోగాన్ని సమన్వయం చేసుకోవడం తెలుసుకొని క్రమబద్ధంగా జీవిస్తే సమాజం సుసంపన్నం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి, కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జయశీల, ఇతర సిస్టర్స్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

## స్వీయ నమ్మకమే విజయానికి పునాది

ప్రజాశక్తి -ములగాడ : మన మీద మనకున్న నమ్మకమే విజయానికి పునాది అని హెచ్‌పిసిఎల్ హెచ్ఆర్ మేనేజర్ భారతి అన్నారు. బుధవారం స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో సీనియర్ విద్యార్థినుల వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతూ,. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర కృషి ఉంటే విజయాలు సొంతం అవుతాయన్నారు. ఇంటి పనిని, ఉద్యోగాన్ని సమన్వయం చేసుకుంటూ, మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే దేశం అభివృద్ధిని సాధిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జయశీల పాల్గొన్నారు. వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.






ఈనాడు
epaper.eenadu.net

## క్రమశిక్షణతో విజయాలు సొంతం



నృత్యంతో సందడి చేస్తున్న విద్యార్థినులు

సింధియా(జవహర్‌నగర్), న్యూస్‌టుడే : విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివితే... అనేక విజయాలు సొంతమవుతాయని హెచ్‌పీసీఎల్ మానవ వనరుల విభాగం మేనేజర్ భారతి అన్నారు. బుధవారం సెయింట్ ఆన్స్ కళాశాలలో నిర్వహించిన సీనియర్ విద్యార్థినుల వీడ్కోలు సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ జయశీల తదితరులు మాట్లాడారు. అనంతరం విద్యార్థినులు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

Date : 22/02/2024 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo : 07

9] 23 February: survey on Youth habits conducted by Father Nithin of Kerala in TSR and TBK college, St Ann's college for women, Chaitanya Women's college and MVR degree College on 23rd February 2024. Bhagya Lakshmi Eps assisted the survey. Principals , NSS programme officers and NSS volunteers of the above colleges participated in the programme.



# 23rd February 2024

# Survey on YOUTH HABITS in Different colleges

ANA NEWS

శనివారం 24.2.2024 www.prajapratibha.com పబ్లిక్ వార్త 05

## యువజన అలవాట్లపై సర్వే...









గాజువాక ఫిబ్రవరి 23(పబ్లిక్ వార్త ప్రతినిధి):
యువజనలు రాత్రి సమయాలలో ఎటువంటి అలవాట్లను పాటిస్తున్నారో తెలుసుకొనడానికి విశాఖ పారిశ్రామిక ప్రాంతం లోని అనేక కళాశాలలలో ఒక సర్వే శుక్రవారం జరిగింది. ఈ సర్వే ను కేరళకు చెందిన పరిశోధకుడు శ్రీ నితిన్ చేశారు. ఆయనకు సర్వేలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి సహకరించారు. ఈ సర్వే ద్వారా యువత రాత్రి సమయాలలో పబ్బులలో, క్లబ్బులలో, సామాజిక మాధ్యమాలలో ఎన్ని గంటలు వృధాగా గడుపుతున్నది అంచనా వేయడం జరిగింది. యువతులు కూడా మత్తు పదార్ధాలకు, మాదకద్రవ్యాలకు అలవాటు పడడం ఎంతవరకు జరుగుతోందని సర్వే చేశారు. ఈ సర్వేలో సెయింట్ ఆన్స్ కళాశాల, చైతన్య కళాశాల, ఎంవిఆర్ కళాశాల, టీఎస్సార్ మరియు టీటికె కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సర్వేలో భాగంగా 400 మంది విద్యార్థులను ప్రత్యక్షంగా కలసి మాట్లాడడం జరిగింది. సర్వే ఫలితాలను బట్టి యువత అలవాట్లను తెలుసు కున్నామని శ్రీ నితిన్ అన్నారు. కార్యక్రమంలో పై కళాశాలల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు, సిబ్బంది మరియు ప్రధాన అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి

### యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

మల్కాపురం: యువత రాత్రి సమయంలో అధికంగా పబ్బులు, క్లబ్బులు, సామాజిక మాధ్యమాల్లో గంటల తరబడి ఉండేందుకు ఇష్టపడుతుంటారని కేరళకు చెందిన ప్రముఖ సర్వే పరిశోధకుడు నితిన్ అన్నారు. రాత్రి సమయంలో యువత ఎటువంటి అలవాట్లు పాటిస్తున్నారో తెలుసుకునేందుకు ఓ సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా మల్కాపురం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల వద్ద జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి సహకారంతో కళాశాల విద్యార్థులతో సమావేశం అయ్యారు. ఆయన మాట్లాడుతూ తన సర్వేలో భాగంగా వివిధ కళాశాలలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులను సర్వే చేసినట్లు చెప్పారు. యువత తన యవ్వన జీవితంలో చెడు అలవాట్లతో వృథా చేయకుండా దృష్టిపెట్టి ఉన్న శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

### రాత్రి సమయాల్లో యువత అలవాట్లపై సర్వే

**మల్కాపురం, ఫిబ్రవరి 23:** యువత రాత్రి సమయాల్లో ఎటువంటి అలవాట్లు పాటిస్తున్నారో తెలుసుకోవడానికి పారిశ్రామిక ప్రాంతంలో కేరళకు చెందిన పరిశోధకుడు నితిన్ సర్వే చేపట్టారు. ఆయనకు ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి సహకరించారు. సర్వే ద్వారా యువత రాత్రి సమయాల్లో పబ్బులు, క్లబ్బులు, సామాజిక మాధ్యమాల్లో ఎన్ని గంటలు వృథాగా గడుపుతున్నది అంచనా వేశారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు అలవాటు వంటి వాటిపై సర్వే చేశారు. సెయింట్ ఆన్స్, చైతన్య, ఎంవీఆర్ , టీఎస్ఆర్, టీటీకే కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

10] 23rd February: Distribution of Uniforms & T shirts to the poor children in Tatichetla palem & kanchara palem slums. This programme was conducted by St.Ann's College for Women, Visakhapatnam NSS PO & few volunteers also participated in this programme



23rd February 2024

Distribution of Uniforms & T shirts to the poor children by St.Ann's college











23rd February 2024

Distribution of Uniforms & T shirts to the poor children by St.Ann's college








## St.Ann's & Don Bosco Navajeevan organisation
## Distribution of Uniforms & T shirts to the poor children



# 23rd February 2024

## Distribution of Uniforms & T shirts to the poor children by St.Ann's college


విశాఖటుడే
ప్రతి అక్షరం.. అవినీతిపై సమరం..
తెలుగు దినపత్రిక
VISAKHATODAY TELUGU DAILY
Volume : 13 Edition : 358 Visakhapatnam Editor : S.Vijayagowri Tuesday 27-2-24
Circulated by : VISAKHAPATNAM, VIZIANAGARAM, SRIKUKALAN, EAST GODAVARI, WEST GODAVARI, KRI


### బాలలే దేశ సంపద



మల్కాపురం ఫిబ్రవరి 26, విశాఖటుడే : బాలలే దేశ సంపద అని, వారు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండడం పైనే దేశ అభివృద్ధి ఆధారపడి ఉంటుందని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అన్నారు. స్థానిక తాటి చెట్లపాలెం మరియు కంచరపాలెంలో గల మురికివాడ లోని వీధి బాలలు మరియు పేదరిక రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన చిన్నా రులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ- మురికి వాడల్లో నివసించే చిన్నారుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారిని ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని అన్నారు. ఈ సందర్భంగా డాన్ బాస్కో నవజీవన్ సంస్థకు చెందిన డైరెక్టర్ ఫాదర్ అరుల్ దాస్ మరియు ఫాదర్ కళ్యాణ్ బాబు మాట్లాడుతూ- మురికివాడల్లో నివసిస్తున్న బాలల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని, స్వచ్ఛంద సంస్థలు తరచు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని అన్నారు. బాలలు వ్యక్తిగత పరిశుభ్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి, వారు తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి అధ్యాపకురాలు వలీషా ప్రసంగించారు. అనంతరం కళాశాలలో ఇటీవల నిర్వహించిన చారిటీ షోల ద్వారా వచ్చిన ఆదాయంతో సుమారు 150 మందికి స్కూలు యూనిఫారాలు మరియు టీ షర్ట్ లు పంపిణీ చేశారు. ఇటువంటి కార్యక్రమాలు క్రిస్టియన్ మిషనరీ సంస్థలు ఎక్కువగా నిర్వహించడం గర్వకారణమని సీనియర్ సిస్టర్ సంధ్య అన్నారు. కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు, డాన్ బాస్కో సిబ్బంది మరియు స్థానిక చిన్నారులు పాల్గొన్నారు.


విశాలాంధ్ర


### బాలలే దేశ సంపద



విశాలాంధ్ర - మల్కాపురం: బాలలే దేశ సంపద అని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అన్నారు. స్థానిక తాటి చెట్ల పాలెం, కంచరపాలెంలో గల మురికివాడలోని వీధి బాలలు, పేదరిక రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన చిన్నారులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మురికి వాడల్లో నివసించే చిన్నారుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వారిని ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో డాన్ బాస్కో నవజీవన్ సంస్థకు చెందిన డైరెక్టర్ ఫాదర్ అరుల్ దాస్, ఫాదర్ కళ్యాణ్ బాబు, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి, సీనియర్ సిస్టర్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.


ఈనాడు
epaper.eenadu.net


### చిన్నారులకు దుస్తుల పంపిణీ

సింధియా, న్యూస్‌టుడే : బాలల చదువుకు సమాజంలో ప్రతి ఒక్కరూ సహాయ, సహకారాలు అందించాలని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమకుమారి అన్నారు. ఆదివారం సాయంత్రం తాటిచెట్లపాలెం, కంచరపాలెం సమీప మురికివాడల్లో ఉండే 150 మంది వీధి బాలలకు పుస్తకాలు, దుస్తులు అందించారు. డాన్‌బాస్కో నవజీవన్ సంస్థ డైరెక్టర్ ఫాదర్ అరుల్ దాస్, ప్రతినిధి కల్యాణ్‌బాబు మాట్లాడుతూ... చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పలు స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నవజీవన్, సెయింట్ ఆన్స్, ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.



దుస్తులు అందిస్తున్న సిస్టర్ ప్రేమ





## 23rd February 2024

## Distribution of Uniforms & T shirts to the poor children by St.Ann's college

**ST.ANN'S COLLEGE FOR WOMEN**

*MALKAPURAM,VISAKHAPATNAM-11*

*(ACCREDITED BY NAAC "A" GRADE)*

FEBRUARY|2024 MONTHLY COLLEGE NEWSLETTER EDITION:29

### • Uniforms Distribution



On **25th February,** our college in collaboration with **Don Bosco Navajeevan organization,** distributed **uniforms & t-shirts** to underprivileged children in **Tatichetla Palem and Kanchara Palem** slums, from the funds raised through a successful **food festival** and **Dance Show. Dr. Sr. Prema Kumari, Fr. Arul Das, Fr. Kalyan Babu,** along staff and students of St.Ann's actively participated in the event. **Anasuya Devi**(Dept.Of Political Science) & **SK.Valisha**(Dept.Of Chemistry)addressed the children, emphasizing the importance of health, hygiene, food, and nutrition. Overall, this initiative was a successfull with the cooperation,dedication and efforts of the management,staff and the students.

ప్రజాశక్తి

### బాలలే దేశ సంపద

ఆంధ్రజ్యోతి

### బాలలే దేశ సంపద

మల్కాపురం, ఫిబ్రవరి 25: బాలలు ఆరోగ్యంగా, ఆ నందంగా ఉండడంపైనే దేశ అభివృద్ధి ఆదారపడి ఆదారపడి ఉంటుందని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అన్నారు. కళాశాల బృందం తాటిచెట్లపాలెం, కంచర పాలెంలలోని మురికివాడల ప్రాంతాల్లో పర్యటించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చిన్నారుల చదువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు. హెచ్‌పీసీఎల్ కాంట్రాక్ట్ అసోసియేషన్ ఎన్నికలో ఏవరెన్ని ఓట్లు సాధించారు.



విద్యార్థికి పుస్తకం అందజేస్తున్న అధ్యాపక బృందం

వార్త

### బాలలే దేశ సంపద



గాజువాక,ఫిబ్రవరి 25,(ప్రభాతవార్త)

బాలలే దేశ సంపద అని, వారు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండడం పైనే దేశ అభివృద్ధి ఆధారపడి ఉంటుందని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అన్నారు. తాటి చెట్ల పాలెం, కంచరపాలెంలో గల మురికివాడలోని వీధి బాలలు, పేదరిక రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన చిన్నారులను ఉద్దేశించి ఆమె మాట్లాడు తూ మురికి వాడల్లో నివసించే చిన్నారుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారిని ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని అన్నారు. ఈ సందర్భంగా డాన్ బాస్కో నవజీవన్ సంస్థకు చెందిన డైరెక్టర్ ఫాదర్ అరుల్ దాస్, ఫాదర్ కళ్యాణ్ బాబు మాట్లాడుతూ మురికివాడల్లో నివసిస్తున్న బాలల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని, స్వచ్ఛంద సంస్థలు తరచు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిం చాలని అన్నారు. బాలలు వ్యక్తిగత పరిశుభ్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి, వారు తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి అధ్యాపకురాలు వలీషా ప్రసంగించారు. అనంతరం కళాశాలలో ఇటీవల నిర్వహించిన డాన్స్ షో ల ద్వారా వచ్చిన ఆదాయంతో సుమారు 150 మందికి స్కూలు యూనిఫారాలు, టీషర్టులు పంపిణీ చేశారు. ఇటువంటి కార్యక్రమాలు క్రిస్టియన్ మిషనరీ సంస్థలు ఎక్కువగా నిర్వహించడం గర్వకారణమని సీనియర్ సిస్టర్ సంధ్య అన్నారు. కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు, డాన్ బాస్కో సిబ్బంది, స్థానిక చిన్నారులు పాల్గొన్నారు.

11] 24th February 2024:  Seminar on Legal awareness conducted by St. Ann's college for women and Mandal Legal services Meet. Smt. Pallavi, Additional chief Metropolitan Magistrate, Gajuwaka graced the occasion as chief guest. Dr. Sister Prema Kumari , principal , NSS POs along with other sisters, staff and students participated in the seminar.

**St. Ann's College and Mandal Legal Services held a Legal Awareness Seminar with Smt. Pallavi, Additional Chief Metropolitan Magistrate, Gajuwaka.**



# 24th February 2024
# Seminar on LEGAL AWARENESS


ఈనాడు
epaper.eenadu.net

**చట్టాలపై అవగాహన అవసరం**

సింధియా(జవహర్‌నగర్), న్యూస్‌టుడే : మహిళా చట్టాలపై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని మూడో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ జడ్జి వి.పల్లవి అన్నారు. సెయింట్ ఆన్స్ కళాశాలలో శనివారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య వక్తగా మాట్లాడారు. చట్టాల్లో అంశాలు పేద వర్గాలకు అర్థమయ్యే రీతిలో చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. వరకట్న నిషేధం, వారసత్వం, హిందూ వివాహం, నిర్భయ్ చట్టాలపై ఆమె వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమ అధ్యక్షత వహించారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మూడో ఏసీఎం జడ్జి పల్లవి













# 24th February 2024
# Seminar on LEGAL AWARENESS

ఈనాడు
epaper.eenadu.net

### చట్టాలపై అవగాహన అవసరం

సింధియా(జవహర్‌నగర్), న్యూస్‌టుడే : మహిళా చట్టాలపై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని మూడో అదనపు చీఫ్ మెట్రో పాలిటన్ జడ్జి వి.పల్లవి అన్నారు. సెయింట్ ఆన్స్ కళాశాలలో శనివారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య వక్తగా మాట్లాడారు. చట్టాల్లో అంశాలు పేద వర్గాలకు అర్థమయ్యే రీతిలో చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. వరకట్న నిషేధం, వారసత్వం, హిందూ వివాహం,



మాట్లాడుతున్న మూడో ఏసీఎం జడ్జి పల్లవి

నిర్భయ్ చట్టాలపై ఆమె వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమ అధ్యక్షత వహించారు, పలువురు అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

Date : 25/02/2024 EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM ) PageNo : 10









# 24th February 2024
# Seminar on LEGAL AWARENESS

## ST.ANN'S COLLEGE FOR WOMEN
***MALKAPURAM,VISAKHAPATNAM-11***
*(ACCREDITED BY NAAC "A" GRADE)*

**FEBRUARY|2024** **MONTHLY COLLEGE NEWSLETTER** **EDITION:29**

- **Legal Awareness**






On **February 24th**, our college and **Mandal Legal Services Meet** organized a **seminar** about **Legal awareness. Smt. Pallavi (** Additional Chief Metropolitan Magistrat **)** from Gajuwaka, was the chief guest. **Dr.Sr. Prema Kumari, (** the Degree Principal ), along with other sisters, staff, and students, took part in the seminar. The event ai m ... about legal matters and their rights. It provided valuable information to help everyone understand the law better.

## సాక్షి

### చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న మూడో అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ జడ్జి పల్లవి

మల్కాపురం: మానవ ప్రవర్తనను క్రమబద్ధం చేసే చట్టాల గురించి విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని గాజువాకలోని మూడో అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ జడ్జి వి.పల్లవి అన్నారు.మల్కాపురం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యంగా మహిళలు చట్టాలను తమకున్న హక్కులను తెలుసుకోవాలన్నారు.వరకట్న నిషేధ చట్టం ,వారసత్వపు చట్టం,హిందూ వివాహపుచట్టం,నిర్భయ చట్టం తదితర అంశాలపై ఆమె అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమకుమారి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి,వై.అనసూయాదేవి తది

## ఆంధ్రజ్యోతి



సదస్సులో మాట్లాడుతున్న జడ్జి వి.పల్లవి

### చట్టాలపై అవగహన పెంచుకోవాలి

**మల్కాపురం, ఫిబ్రవరి 24:** చట్టాల గురించి విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని అవగహన పెంచుకోవాలని గాజువాక మూడవ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ జడ్జి వి.పల్లవి సూచించారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థినులంతా ముఖ్యంగా మహిళా చట్టాలు, తమకున్న హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. వరకట్న నిషేధ చట్టం, వారసత్వ చట్టం, హిందూ వివాహం, నిర్భయ చట్టం, తదితర అంశాల గురించి తెలుసుకోవాలన్నారు. ఏ మహిళా కూడా తన జీవితాన్ని కన్నీటిమయం చేసుకోరాదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## విశాలాంధ్ర

### చట్టాలపై అవగాహన అవసరం



విశాలాంధ్ర - మల్కాపురం : మానవ ప్రవర్తనను క్రమబద్ధం చేసే చట్టాలను గురించి విద్యార్థి దశ నుండి అవగాహన పెంచుకోవాలని గాజువాక మూడవ అడిషనల్ చీఫ్ మెట్రో పాలిటన్ జడ్జి శ్రీమతి వి. పల్లవి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో శనివారం జరిగిన లిన్యాయ విజ్ఞాన అవగాహన సదస్సులి లో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడుతూ- విద్యార్థినులు ముఖ్యంగా మహిళలు చట్టాలను, తమ కున్న హక్కులను తెలుసుకోవాలని అన్నారు. వరకట్న నిషేధ చట్టం, వారసత్వపు చట్టం, హిందూ వివాహపు చట్టం, నిర్భయ చట్టం తదితర అంశాలపై ప్రసంగించారు. సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అధ్యక్షత వహించారు. సదస్సులో అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

Date: 25/02/2024, Edition: 100(Visakhapatnam District), Page: 1
Source : https://epaper.visalaandhra.com/

12] 26th February: Yuva Samvad programme conducted by NSS cell of Andhra University on 26th February 2024 at AU TLN sabha  Hall. Bhagya Lakshmi Eps and Anasuya Devi participated in the programme along with other political leaders, Academicians and activists.

# 26th February 2024
# YUVA SAMVAD at AU

















# 26th February 2024
# YUVA SAMVAD at AU
















# 26th February 2024
# YUVA SAMVAD at AU



# 28th February 2024
# SCIENCE DAY celebrations

## సాక్షి

తర్వాత తిరిగి ఇంటికి రాత్రి 8 గంటల సమయంలో చేపట్టారు.

### యువత కలలను సాకారం చేసుకోవాలి

**మల్కాపురం:** దేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌గా చూడాలని యువతరం ఆశిస్తున్నారని రాజ్యసభ సభ్యుడు జి.వి.ఎల్.నరసింహారావు అన్నారు. యువ సంవాద్ అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. యువత కలలను సాకారం చేసుకునే విధంగా అడుగులు వేయాలన్నారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని అది నెరవేరే వరకు యువత శ్రమించాలన్నారు. యువత సన్మార్గంలో నడుస్తూ ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా యువ సంవాద్ కార్యక్రమం కింద నిర్వహించిన వ్యక్తృత్వ పోటీల్లో ప్రతిభ చూపిన సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ ఎస్.హరినాథ్,జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి

### దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

**వెంకోజీపాలెం, ఫిబ్రవరి 26 :** దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ అన్నారు. సోమవారం ఆయన ఏయూలోని టీఎల్ఎన్ సభా హాలులో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'యువ సంవాద్' సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి యువకుడు దేశ భవిష్యత్తు కోసం కలలు కని, వాటి సాధనకు కృషి చేయాలన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ మోదీ వివరించిన పంచ్ ప్రాణ్ సూత్రాలను అంతా పాటించి, వికసిత్ భారత్‌ను ఆవిష్కరించాలన్నారు. అనం తరం వర్సిటీ స్థాయిలో పంచ్ ప్రాణ్‌పై నిర్వహించిన వక్తృత్వ పోటీలో పాల్గొన్న 30 మంది యువతకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి

ఒక ఎ్ల ప్రజలకు ఎదిరించారు. భారత రాజ్యాంగ సర్కా

### యువతతోనే అభివృద్ధి భారత్ సాధ్యం




విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఏయూ రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్

**ఏయూక్యాంపస్:** భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించడంలో యువత పాత్ర కీలకమని ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. ఏయూ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సోమవారం టి.ఎల్.ఎన్ సభా మందిరంలో నిర్వహించిన యువ సంవాద్ సమావేశం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విజేతలకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి మాట్లాడారు. దేశం ప్రథమం అనే విధంగా యువత నడుచుకోవాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ నాక్ గ్రేడింగ్‌లో ఏయూ అత్యుత్తమ స్థానం సాధించడంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు, సేవలు ఉపయోగపడ్డాయన్నారు. ఉదయం జరిగిన ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ యువత దేశం కోసం కలలు కనాలని, వాటిని సాకారం చేసే దిశగా పనిచేయాలన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ ప్రధాని మోదీ సూచించిన పంచ్‌ప్రాణ్ సూత్రాలను అంతా పాటిస్తూ వికసిత్ భారత్‌ను ఆవిష్కరించాలన్నారు. ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ పౌరులు బాధ్యతాయుత ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా వర్సిటీ స్థాయిలో పంచ్ ప్రాణ్‌పై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో 30 మంది యువతీ యువకులు పాల్గొని తమ భావాలను, ఆలోచనలను పంచుకున్నారు. వక్తృత్వ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన డాక్టర్ పి.ఉమామహేశ్వరరావు, ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి, వై.అనసూయ దేవిలను సత్కరించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, సైన్స్ కళాశాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ సి.హెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**విజేతలు వీరే..**

వక్తృత్వ పోటీల్లో డి.హర్షిత(న్యాయ కళాశాల), రేవతి( సెయింటాన్స్), జవిత( యూ ఫార్మసీ), కె.యామిని(సెయింటాన్స్), శ్రీకాంత్ రెడ్డి(ఏయూ సైన్స్ కళాశాల), జి.హర్షితా రాణి(సెయింటాన్స్) విజేతలుగా నిలిచారు.

27/02/2024 | Visakhapatnam(Visakhapatnam East) | Page : 11
Source : https://epaper.sakshi.com/

## విశాలాంధ్ర

### 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్



**విశాలాంధ్ర – మల్కాపురం:** 2047కి భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చూడాలని దేశ ప్రజలందరూ ముఖ్యంగా యువతరం ఆశిస్తున్నారని జాతీయ సేవా పథకం ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.హరినాథ్ అన్నారు. యువ సంవాద్ అనే కార్యక్రమాన్ని యూనివర్సిటీలో ఆయన నిర్వహిస్తూ యువత కలలను సాకారం చేయవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్.నరసింహారావు, మాజీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్. మాధవ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్, ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి తదితరులు పాల్గొన్నారు. వక్తృత్వ పోటీలో విజేతలైన సెయింట్ ఆన్స్ విద్యార్థినీలకు బహుమతులు అందజేశారు.

Date: 28/02/2024, Edition: 100(Visakhapatnam District), Page: 1
Source : https://epaper.visalaandhra.com/

## ప్రజాశక్తి

### యువత కలలను సాకారం చేయాలి

**ప్రజాశక్తి – ములగాడ :** యువత కలలను సాకారం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జాతీయ సేవా పథకం ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.హరినాథ్ పేర్కొన్నారు. యువ సంవాద్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, 2047కి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చూడాలని దేశ ప్రజలందరూ ముఖ్యంగా యువత ఆశిస్తున్నారని తెలిపారు. దేశాభివృద్ధి గురించి దాదాపు 30 మంది యువత తమ అభిప్రాయాలను యువ సంవాద్‌లో తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవిని అంతా అభినందించారు. యువ సంవాద్‌లో నిర్వహించిన వక్తృత్వ పోటీలో విజేతలైన సెయింట్ ఆన్స్ విద్యార్థినులకు ప్రశంసా పత్రాలలు బహుమతులు అందించి సత్కరించారు. వీరిని సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు జివిఎల్.నరసింహారావు, మాజీ ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

# 26th February 2024
# YUVA SAMVAD at AU

ఆంధ్రప్రభ

## దేశాభివృద్ధికి యువతకు నడుం బిగించాలి




విశాఖఎడ్యుకేషన్, ఫిబ్రవరి23(ప్రభన్యూస్)॥ దేశాభివృద్ధికి యువత నడుం బిగించాలని దేశ వారసత్వ సంపదకు గర్వించాలని మాజీ ఆంధ్రప్రదేస్ విధాన పరిషత్తు సభ్యులు పి.వి.ఎ మాధవ్ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం టిఎల్ఎన్ సభా హాల్లో సోమవారం జాతీయ సేవాపథకం ఆద్వర్యంలో నిర్వహించిన యువ సంవాద్ ప్రారంభ సమావేసంలో ఆయన ముఖ్యఅతిధిగా ప్రసంగిస్తూ ప్రతి యువకుడు దేశ భవిష్యత్ గురించి కలలు కనాలని వాటి సాధనకు కృషి చెయ్యాలన్నారు. సమావేశంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్రకార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ మోదీ వివరించిన పంచప్రాణ్ సూత్రాలను అంతా పాటించి వికసిత్ భారత్ ను ఆవిష్కరించాలని సూచించారు. వలస వాద భావాలను విడనాడా లన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ బాధ్యతాయుత ప్రవర్తన గురించి వివరించారు. అనంతరం యూనివర్సిటీస్థాయిలో పంచ్ ప్రాణ్ పై నిర్వహించిన వక్తృత్వపోటీల్లో 30 మంది యువతీయువకలు తమ అభిప్రాయాలను తెలిజయేసారు. కార్యక్రమంలో 160 మంది పైగా విద్యార్థులు పాల్గొని వికసిత్ భారత్ పై చర్చించారు. సాయంత్రం నిర్వహించిన ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్ నరసింహారావు పాల్గొని ప్రసంగించారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి వెళ్లాలలని అందుకు నేటి యువత కృషి ప్రారంభించాలన్నార.ఎ సమావేసంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ ఆంధ్రవిశ్వ విద్యాలయంకు నాక్ ఎ ప్లస్ ప్లస్ గ్రేడింగ్ రావడానికి జాతీయసేవాపథకం కూడా ఎంతగానో తోడ్పడ్డాయన్నారు. విజేతలకు రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్ నరసింహారావు చేతులు మీదుగా బహుమతులు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ ఆచార్య ఎస్. హరనాథ్ తదితర అధికార్లు పాల్గొన్నారు.

27/02/2024 | Visakhapatnam | Page : 15
Source : http://epaper.prabhanews.com/




**విశాఖ: యువత కృషి చేయాలి**

భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరేలా యువత కృషి చేయాలని రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు పిలుపునిచ్చారు. ఏయూలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువసంవాద్ ముగింపు కార్యక్రమంలో ఎంపీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఏయూ రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ.. నాక్ గ్రేడింగ్‌లో ఏయూకు మంచి ర్యాంకు రావడానికి ఎన్ఎస్ఎస్ చేపట్టిన కార్యక్రమాలు ఓ కారణమని పేర్కొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net




కార్యక్రమంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్.నరసింహారావు

## దేశాభివృద్ధికి యువత నడుం బిగించాలి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : వచ్చే 2047 సంవత్సరం నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలవాలని, అందుకు యువత తమవంతు కృషి చేయాలని భాజపా రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్. నరసింహారావు అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం టి.ఎల్.ఎన్. సభా హాలులో సోమవారం జాతీయ సేవా పథకం(ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'యువ సంవాద్' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. యువత అన్నింటా రాణించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మాధవ్, భాజపా రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.శ్రీనివాసరావు, ఎన్.ఎస్.ఎస్. సమన్వయకర్త డాక్టర్ ఎస్. హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

Date : 27/02/2024 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo : 05









13] 28 th Feb : Science day celebration in St. Ann's college for women on 28th February 2024 conducted by NSS units of St Ann's college for women.



# 28th February 2024
# SCIENCE DAY celebrations

సంపుటి : 2 • సంచిక : 98 గురువారం 29 ఫిబ్రవరి 2024 • పేజీలు : 8 • వెల రూ. 2.00
పబ్లిక్ వార్త
PUBLIC VARTHA TELUGU DIALY
తెలుగు దినపత్రిక
ANANTHAPURAM ,CHITTOR, KADAPA, PRAKASAM, VIJAYAWADA, NELLORE, EAST GODAVARI,RAJ

## ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి..

**– ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి..**



గాజువాక,ఫిబ్రవరి 28(పబ్లిక్ వార్త ప్రతినిధి):
ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాలను విడనాడి, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య వక్తగా మాట్లాడుతూ – క్రమబద్ధంగా విజ్ఞానాన్ని ఆర్జించడమే సైన్స్ అని, ప్రతి ఒక్కరు హేతువు, పరిశోధన, ప్రయోగాలపై ఆధారపడి నిర్ణయాలు తీసుకోవడం అలవర్చుకోవాలని ఆమె అన్నారు. ప్రకృతిలో నిత్య సత్యాలను కనుగొని, వాటిని పరిశీలించి, వాటికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి, దానిని వర్గీకరించి, సిద్ధాంతాలను – సూత్రాలను నిర్మించడమే సైన్స్ లోని ముఖ్యాంశము అని ఆమె అన్నారు. పరిశోధన , ప్రయోగాలు చేయడం ద్వారా భవిష్యత్తును ఊహించడం , ప్రపంచమంతా ఒకే విధమైన సూత్రాలను కనిపెట్టడం శాస్త్ర లక్షణాలని అన్నారు. సైన్స్ వల్ల కలిగే లాభాలను సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయ దేవి వివరించారు. సైన్స్ ద్వారా మహిళల జీవితాల్లో వచ్చిన మార్పు గురించి విద్యార్థినులు బృందాలుగా ఏర్పడి, చర్చించారు. సదస్సు నిర్వాహకులను, పాల్గొన్న విద్యార్థినులను ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అభినందించారు.

The theme for National Science Day 2024 is "Indigenous Technologies for Viksit Bharat."

అనుదిన వార్త
విశేషాలలో సమగ్ర తెలుగు దిన పత్రిక

## ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



మల్కాపురం (అనుదిన వార్త) : ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాలను విడనాడి, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య వక్తగా మాట్లాడుతూ – క్రమబద్ధంగా విజ్ఞానాన్ని ఆర్జించడమే సైన్స్ అని, ప్రతి ఒక్కరు హేతువు, పరిశోధన, ప్రయోగాలపై ఆధారపడి నిర్ణయాలు తీసుకోవడం అలవర్చుకోవాలని ఆమె అన్నారు. ప్రకృతిలో నిత్య సత్యాలను కనుగొని, వాటిని పరిశీలించి, వాటికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి, దానిని వర్గీకరించి, సిద్ధాంతాలను – సూత్రాలను నిర్మించడమే సైన్స్ లోని ముఖ్యాంశము అని ఆమె అన్నారు. పరిశోధన , ప్రయోగాలు చేయడం ద్వారా భవిష్యత్తును ఊహించడం , ప్రపంచమంతా ఒకే విధమైన సూత్రాలను కనిపెట్టడం శాస్త్ర లక్షణాలని అన్నారు. సైన్స్ వల్ల కలిగే లాభాలను సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయ దేవి వివరించారు. సైన్స్ ద్వారా మహిళల జీవితాల్లో వచ్చిన మార్పు గురించి విద్యార్థినులు బృందాలుగా ఏర్పడి, చర్చించారు. సదస్సు నిర్వాహకులను, పాల్గొన్న విద్యార్థినులను ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అభినందించారు.

విశాలాంధ్ర

మల్కాపురం: ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాలను విడనాడి, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవం సందర్భంగా



నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. క్రమబద్ధంగా విజ్ఞానాన్ని ఆర్జించడమే సైన్స్ అని, ప్రతి ఒక్కరు హేతువు, పరిశోధన, ప్రయోగాలపై ఆధారపడి నిర్ణయాలు తీసుకోవడం అలవర్చుకోవాలని ఆమె అన్నారు. సైన్స్ వల్ల కలిగే లాభాలను సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయ దేవి వివరించారు. సదస్సు నిర్వాహకులను, పాల్గొన్న విద్యార్థినులను ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అభినందించారు.



Date: 29/02/2024, Edition: 100(Visakhapatnam

---